**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 03 మార్చి, 2021.**

**గౌ॥ నిమ్మగడ్డ రమేష్ కుమార్ గారికి,**
**రాష్ట్ర ఎన్నికల అధికారి,**
**ఆంధ్రప్రదేశ్.**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.వెంకటేశ్వర్లు ఈరోజు రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి శ్రీ కన్నబాబు గారిని కలిసి విజ్ఞాపన పత్రం సమర్పించారు. అందులోని అంశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. విజ్ఞాపన పత్రాన్ని ప్రచురణార్థం పంపుతున్నాము.

– జె.ప్రభాకర్, ఆఫీసు కార్యదర్శి

**విషయం :** **చిత్తూరు జిల్లా చిత్తూరు పట్టణం 36వ వార్డు సిపిఐ(యం) పార్టీ తరపున పోటీలో ఉన్న శ్రీచైతన్య పూజారి అభ్యర్థిత్వాన్ని తిరిగి పునరుద్దరించాలని మరియు దౌర్జన్యం చేసిన అధికార పార్టీ అభ్యర్థి ఎస్. హుస్సేన్ అలిషాపై మరియు ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ...**

**ఆర్యా!**

చిత్తూరు పట్టణం 36వ డివిజన్‌కు సిపిఐ(యం) పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం అన్నీ సరిగ్గానే ఉన్నాయని స్క్రూటినీలో ఎన్నికల అధికార్లు అభ్యర్థిత్వాన్ని ప్రకటించడం జరిగింది. అప్పటి నుంచి వార్డులో మా పార్టీ తరపున ప్రచారం ప్రారంభించడం జరిగింది. మా అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోమని బలవంతంగా గత ఐదు రోజులుగా అధికార పార్టీకి సంబంధించిన అభ్యర్థి ఎస్. హుస్సేన్ అలిషా మరియు కార్యకర్తలు బెదిరించారు. ఈ విషయం స్థానిక పోలీసులకు, జిల్లా కలెక్టర్‌గారి దృష్టికి కూడా తీసుకెళ్ళడం జరిగింది.

ఈ రోజు అనగా మార్చి 3వ తేదీన మా పార్టీ అభ్యర్థిని కిడ్నాప్ చేసి బలవంతంగా ఉపసంహరింపజేయాలని ప్రయత్నించడం జరిగింది. మా అభ్యర్థి చైతన్య అందుబాటులో లేకుండా రహస్యంగా ఉండడంతో మా అభ్యర్థిని బలపర్చిన అబ్దుల్ షాహీద్ తండ్రి అబ్దుల్ జలీల్ ను వ్యక్తిని బలవంతంగా ఎత్తుకెళ్ళి బెదిరించి ఉపసంహరించుకున్నట్లు సంతకాలు తీసుకోవడం జరిగింది. స్థానిక అధికారి అధికార పార్టీ అభ్యర్థి ఎస్.హుస్సేన్ అలిషాను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఇది చాలా అప్రజాస్వామికమైనది. ఈ విషయం వెంటనే స్థానిక అధికారులకు చెప్పడానికి వెళ్ళిన మా పార్టీ జిల్లా కార్యదర్శి చల్లా వెంకటయ్యను కూడా ఒక పూటంతా కిడ్నాప్ చేసి బెదిరించారు.

ఇంత అప్రజాస్వామికంగా ప్రవర్తించిన అధికార పార్టీకి సంబంధించిన అభ్యర్థి ఎస్.హుస్సేన్ అలిషాపై, అప్రజాస్వామికంగా, ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులపై తగు చర్యలు తీసుకొని మా అభ్యర్థి చైతన్యను తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి తమరు అంగీకరింపచేయగలరని కోరుతున్నాము.

అభివందనములతో...

**(వి.వెంకటేశ్వర్లు)**
రాష్ట్ర కమిటీ సభ్యులు

**(వై.వెంకటేశ్వరరావు)**
రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు